తొజు*దు ఆడిప్పాడ వల్లార్ । తుక్క శీల మిలర్ గళే ॥ (2) 3296

# తి.మొ.(4-6) తీర్ప్పారై పాశురాలు

## తి.మొ.(4-6) అవతారిక

### ప్రశ్నలు & జవాబులు

98. పరాంకుశ నాయికకు తెలివి రావాలంటే ఏం చెయ్యాలి?

జ. పరాంకుశ నాయికకు తెలివి రావాలంటే భగన్నామస్మరణ చేయాలి, భాగవత పాదధూళి స్పర్శ కలుగచేయాలి.

99. చెలికత్తె (స్నేహితురాలు) అవస్థలో ఆళ్వార్లు అనుగ్రహించిన తి.మొ.లు ఏవి? తెలుపండి.

జ. చెలికత్తె (స్నేహితురాలు) అవస్థ లో ఆళ్వార్లు అనుగ్రహించిన తి.మొ.లు మూడు. తి.మొ.(4-6) తీర్ప్పారై, తి.మొ.(6-5) తువళిల్, తి.మొ.(8-9) కరుమాణిక్కమలై.

100. శ్రీమద్రామయణంలోని ఏ ఏ పాత్రలతో ఆళ్వార్లకు పోలిక చెప్పారు?

జ. శ్రీమద్రామాయణములోని భరతుడు, లక్ష్మణుడు, సీతాపిరాట్టిలతో ఆళ్వార్లకు పోలిక చెప్పారు.

101. ఒక తి.మొ.కి ఇంకొక తి.మొ.కి మధ్య ఉండే అన్వయాన్ని తెలిపేది ______.

జ. ఒక తి.మొ.కి ఇంకొక తి.మొ.కి ఉండే అన్వయాన్ని తెలిపేది సంగతి.



## తి.మొ.(4-6) అవతారిక

**ప్రశ్నలు & జవాబులు**

**102.** ఆళ్వార్లు అనుగ్రహించిన ప్రబంధాలెన్ని? అవి ఏవి? అవి అనుగ్రహించినపుడు ఆళ్వార్ల మనఃస్థితి ఎవరిని పోలి ఉంది?

**జ.** ఆళ్వార్లు అనుగ్రహించిన ప్రబంధాలు 4. తిరువిరుత్తమ్ (100పా.), తిరువాశిరియమ్ (7పా.), పెరియ తిరువన్దాది (87పా.), తిరువాయ్మొళ్ళి (1102 పా.). అవి అనుగ్రహించినపుడు ఆళ్వార్ల మనఃస్థితి శ్రీమద్రామాయణములో భరతుని స్థితిని పోలి ఉంది.

**తి.మొ.(4-6) తీర్పారై పాశురముల అనుసంధానం -**
https://www.youtube.com/watch?v=cI8ZIxH9Jyg&list=PLaXO6I4dXRbme-PRRwzRt6ONO_BnEVUog&index=7

**తి.మొ.(4-6) తీర్పారై పదికం ప్లేలిస్టు -**
https://www.youtube.com/playlist?list=PLaXO6I4dXRbme-PRRwzRt6ONO_BnEVUog



## తి.మొ.(4-6-1), తి.మొ.(4-6-2)

### ప్రశ్నలు & జవాబులు

**103.** పరాంకుశ నాయికకు వచ్చిన వ్యాధి ఏమిటి?

**జ.** భక్తి అనే వ్యాధి. భగవత్ ప్రావణ్యం వల్ల కలిగిన వ్యాధి. ముముక్షువులకు కూడా ఇది కావాలి అని ప్రయత్నం చేసే వ్యాధి. పాండవులకు సహకరిస్తూ సారథ్యం వహిస్తున్న స్వామి సౌలభ్య గుణానికి పరవశించిపోయే వ్యాధి. వ్యాధి కలుగడానికి కారణం పెద్ద దేవత. కనుక ఆ వ్యాధే పెద్ద దేవత. అంటున్నది చెలికత్తె.

**104.** నాయిక వ్యాధి పోవడానికి చెలికత్తె ఏ ఉపాయం చెప్పింది?

**జ.** మీరు ఈమె వినునట్లు శంఖు అని చక్రం అని పలుకుము. దీనిని విని ఈమెకు వ్యాధి సవాసనగా నశించును. అని చెలికత్తె ఉపాయం చెప్పింది.

**105.** స్వామి పరాశరభట్టరువారు ______ చెవిలో అఴకియ మణవాళ పెరుమాళ్ళే (రంగడే) రక్షకుడు అని చెప్పారట.

**జ.** ఆయ్ చ్చిమకన్ (గొల్లవాడు)

**106.** "నల్ నోయ్" అంటే ______

అ) మంచి వ్యాధి　　ఆ) శ్రేష్ఠమైన వ్యాధి

ఇ) భక్తి అనే వ్యాధి　　ఈ) ఇవన్నీ

**జ.** ఈ) ఇవన్నీ



# తి.మొ.(4-6-3), తి.మొ.(4-6-4)

## ప్రశ్నలు & జవాబులు

**107.** ఈ తీర్ ప్పారై పాశురాలు ______ పరంగా మఙ్గళాశాసనం చేసినట్లుగా స్వామి మణవాళమామునుల నిర్వాహమ్.

**జ.** మన్నార్ గుడి రాజగోపాలన్ స్వామి.

**108.** తి.మొ.(4-1) ఒరునాయగమాయ్ ______ పరంగా మఙ్గళాశాసనం చేసినట్లుగా భగవద్రామానుజుల నిర్వాహమ్.

**జ.** తిరునారాయణ పురం నారాయణ స్వామి.

**109.** 3వ పాశురములో బలి ప్రదేశంలో ______, ______ చల్లబోతుంటే నాయిక బంధువులను వారించి, ______ చేయమని చెలికత్తె చెప్పారు.

**జ.** కళ్ళుమ్ - కల్లు, ఇఱైచ్చియుమ్ - మాంసము మంగళాశాసనమే రక్ష అని భావించి, భాగవతులను స్వామి శ్రీ పాదములకు మంగళాశాసనం చేయమని చెలికత్తె చెప్పారు.

**110.** 4వ పాశురములో బలి ప్రదేశంలో ______, ______ ఉంచబోతుంటే నాయిక బంధువులను వారించి, ______ చేయమని చెలికత్తె చెప్పారు.

**జ.** (కరుమ్ శోఱుమ్) నల్ల అన్నము, (శెమ్ శోఱుమ్) ఎర్రని అన్నము. ప్రళయ కాలంలో ఒకే మారు ఏడు లోకాల మ్రింగి బయల్పరిచిన సంరక్షకుడైన స్వామి తిరునామాలను అనుసంధానం చేయమని చెలికత్తె చెప్పారు.



# తి.మొ.(4-6-5), తి.మొ.(4-6-6), తి.మొ.(4-6-7)

## ప్రశ్నలు & జవాబులు

**111.** నాయిక బంధువులు చేసిన ఆ రెండు తప్పులేమిటి?
**జ.** నాయిక బంధువులు చేసిన రెండు తప్పులు ఒకటి దేవతాంతర స్పర్శ కలిగి వుండటం, రెండు దేవతాంతర స్పర్శ కలిగిన వారితో సంబంధము పెట్టుకోవటం.

**112.** దానికి చెలికత్తె చెప్పిన పరిహారమేమిటి?
**జ.** దానికి చెలికత్తె చెప్పిన పరిహారం ఒకటి భగవన్నామం చెప్పటం, రెండవది భాగవతుల పాదధూళిని శిరస్సున ధరించటం.

**113.** "శరణాగతి" యొక్క 6 అంగములు తెలుపండి.
**జ.** శరణాగతి యొక్క 6 అంగములు

| | |
|---|---|
| 1. అనుకూలస్య సంకల్పం. | 4. గోప్తృత్వవరణమ్. |
| 2. ప్రాతికూల్యస్య వర్జనమ్. | 5. ఆత్మనిక్షేపణమ్. |
| 3. రక్షప్యతీతి విశ్వాసం. | 6. కార్పణ్యము. |

**114.** నేటి వ్యాఖ్యానంలో ప్రస్తావింపబడిన పూర్వాచార్యుల తిరునామములు వ్రాయండి.
**జ.** నేటి వ్యాఖ్యానంలో ప్రస్తావించిన పూర్వాచార్యులు స్వామి నంజీయరు గారు, స్వామి నంబిళ్ళై గారు, స్వామి ఐయన్ తిరుక్కురుకైపెరుమాళరైయర్.



# తి.మొ.(4-6-8), తి.మొ.(4-6-9)

**ప్రశ్నలు & జవాబులు**

115. ఎవరిని ముందుంచుకుని మనం పరమాత్మ శ్రీ పాదములను ఆశ్రయించాలి?

జ. భాగవతులను.

116. మనం చేసే మంచే కాదు; చెడు కూడా పిల్లలకు వెళ్తుంది, కాబట్టి మనం ఏం చేయాలి? ఆ మంచి ఏమిటి?

జ. మనం ఏ పని చేసినా కర్తృత్వ భోక్తృత్వ ఫల సంగం లేకుండా నిష్కామంగా, అన్య దేవతా స్పర్శ లేకుండా పరమాత్మ శ్రీపాదములను ఆశ్రయించాలి.

117. భాగవత పురుషకారం పరమాత్మ అనుగ్రహానికి కారణమౌతుందని ______ అనే పూర్వాచార్యుల వైభవం ద్వారా తెలిపారు.

జ. తిరుక్కణ్ణమంగై ఆణ్డాన్.

118. ______ స్మరించడం ద్వారా నాయిక స్వస్థతను పొందుతుంది అని ఆమె చెలికత్తె చెప్పారు.

జ. ఉప కారకుడైన శ్రీకృష్ణ పరమాత్మ శ్రీపాదములను.



## తి.మొ.(4-6-10), తి.మొ.(4-6-11)

**ప్రశ్నలు & జవాబులు**

**119.** ద్వారకాధీశుని స్తుతించిన పిమ్మట నాయిక వ్యాధి తీరిందా, ఏమైంది?

**జ.** ద్వారకాధీశుని స్తుతించిన పిమ్మట నాయిక వ్యాధి తీరింది ఈనాయిక తెలివి తెచ్చుకొని భగవద్గుణావిష్కరణ రూపమైన నృత్యం ము చేసే స్థితికి చేరుకుంటుంది.

**120.** ఈ పాశురాలు సేవించినవారికి ఏమిటి ఫలితమ్?

**జ.** ఈ పాశురాలు సేవించినవారికి భగవంతుని ఎడబాసి పడిన బాధాపడకుండా వారు పొందిన ఫలములో మాత్రం తమ వాటా తాము పుచ్చుకున్ంటారు.

**121.** ______, ______ అనే దోషాలు చేస్తే వారు వైష్ణవులే కాదు.

**జ.** "దేవతాన్తర స్పర్శము, అభాగవతస్పర్శము" అనే దోషాలు చేస్తే వారు వైష్ణవులే కాదు.

**122.** పరమాత్మ శ్రీపాదములే ఉపాయం, అన్యమైనవి ఏమీకాదు అంటూ ______ మంత్రం పూర్వభాగం, ఆ స్వామికే కైంకర్యం చేయాలని ఉత్తర భాగం చెప్తుంది.

**జ.** ద్వయ మంత్రం.



*1. శీలమిల్లా  చ్చిరియ నేలుం । శెయ్ వినైయో పెరిదాల్ ।
జ్ఞాలం ఉండాయ్ జ్ఞానమూర్తీ । నారాయణా ఎన్రెన్రు ॥
కాలందోరుం యాన్ ఇరుందు । కై తలై పూశలిట్టాల్ ।
కోలమేని కాణవారాయ్ । కూవియుం కొళ్ళాయే ॥ (2) 3297
2. కొళ్ళ మాళా ఇన్బవెళ్ళం । కోదిల తందిడుం । ఎన్
వళ్ళలేయో వైయం కొండ । వామనా ఓ ఎన్రెన్రు ॥
నళ్ళిరావుం నన్ పగలుం । నాన్ ఇరుందు ఓల మిట్టాల్ ।
కళ్ళ మాయా ఉన్నై । ఎన్ కణ్ కాణవందు ఈయాయే ॥
3. ఈవిలాద తీవినైగళ్ । ఎత్తనై శెయిదనం గొల్ ।
తావి వైయం కొండ ఎందాయ్ । దామోదరా ఎన్రెన్రు ॥
క్కూవి క్కూవి నెంజురుగి । కణ్ పని శోర నిన్రాల్ ।
పావి నీ ఎన్రెన్రు శొల్లాయ్ । పావియేన్ కాణ వందే ॥
4. కాణ వందు ఎన్ కణ్ ముగప్పే । తామరై క్కణ్ పిరజ* ।
ఆణి శెంపొన్ మేని ఎందాయ్ । నిన్రరుళాయ్ ఎన్రెన్రు ॥
నాణమిల్లా శిరు తగైయేన్ । నానింగు అలర్త్తువ దెన్ ।
పేణి వానోర్ కాణ మాట్టా । ప్పీడుడై అప్పనైయే ॥
5. అప్పనే అడల్ ఆజి*యానే । ఆజ్* కడలై కడైంద
తుప్పనే । ఉన్ తోళ్ గళ్ నాంగుం । కండిడ కూడుం గొల్ ఎన్రు ॥
ఎప్పొజు*దు కణ్ణనీర్ కొండు । ఆవి తువరుందు తువరుందు ।
ఇప్పొజు*దే వందిడాయ్ ఎన్రు । ఎజై*యేన్ నోక్కువనే ॥
6. నోక్కి నోక్కి ఉన్నై కాణ్బాన్ । యాన్ ఎనదావి యుళ్ళే ।
నాక్కు నీళ్వన్ జ్ఞానమిల్లై । నాడోరుం ఎన్నుడైయ ॥
ఆక్కై యుళ్ళుం । ఆవియుళ్ళుం । అల్ల పురత్తి నుళ్ళుం ।
నీక్కమిన్రి ఎంగుం నిన్రాయ్  । నిన్నై అరింద రిందే ॥
7. అరింద రిందు త్తేరి త్తేరి । యాన్ ఎనదావి యుళ్ళే ।
నిరైంద జ్ఞానమూర్త్తి యాయై । నిన్మల మాగవైత్తు ॥
పిరందుం శెత్తుం నిన్రు ఇడరుం । పేదైమై తీరుం దొజిం*దేన్ ।
నరుం తుజా*యిన్  కణ్ణి అమ్మా । నాన్ ఉన్నై కండు కొండే ॥
8. కండు కొండు ఎన్ కైగళార । నిన్ తిరుప్పాదంగళ్ మేల్ ।
ఎన్ దిశైయుం ఉళ్ళ పూక్కొండు । ఏత్తి ఉగందు ఉగందు ॥
తొండ రోంగళ్ పాడి ఆడ । శూజ్* కడల్ జ్ఞానత్తుళ్ళే ।
పణ్ తుజా*యిన్ కణ్ణివేందే । వందిడ కిల్లాయే ॥

9. ఇడగిలేన్ ఒన్రు అట్ట కిల్లేన్ । ఐంబులన్ వెల్లకిల్లేన్ ।
కడవనాకి కాలందోరుం । పూప్పరిత్తు ఏత్తగిల్లేన్ ॥
మడ వన్నెంజం కాదల్ కూర । వల్ వినై యేన్ అయర్ పాయ్ ।
తడవు గిన్రేన్ ఎంగు కాణ్బన్ । శక్కరత్తు అణ్ణలైయే ॥
10. శక్కర త్తణ్ణలే ఎన్రు । తాజం*దు కణ్ణీర్ తతుంబ।
పక్కం నోక్కి నిన్రు అలరందేన్ । పావియేన్ కాణ్ గిలేన్ ॥
మిక్క జ్ఞానమూర్తి యాయ । వేద విళక్కి నై । ఎన్
తక్క జ్ఞాన క్కణ్ గళాలే । కండు తజ*వు వనే ॥
*11. తజు*వి నిన్ర కాదల్ తన్నాల్ । తామరై కణ్ణన్ తన్నై ।
కుజు*వు మాడ తెన్ కురుగూర్ । మారన్ శడగోపన్ ॥ శొల్
వజు*విలాద ఒణ్ తమిజ్* గళ్ । ఆయిరత్తుళ్ ఇప్పత్తుం ।
తజు*వ ప్పాడి ఆడ వల్లార్ । వైకుందం ఏరువరే ॥ (2) 3307

## తి.మొ.(4-7) శీలమిల్లా పాశురాలు

# తి.మొ.(4-7) అవతారిక, తి.మొ.(4-7-1)

## ప్రశ్నలు & జవాబులు

**123.** పరమాత్మ అనుగ్రహాన్ని అడ్డుకొనేది ఏమిటి?

**జ.** పరమాత్మ అనుగ్రహాన్ని అడ్డుకొనేది ఆళ్వార్ల పాపాలే అంటున్నారు ఆళ్వార్లు.

**124.** ఈ శీలమిల్లా పాశురాలలో ______ పాశురములో అర్థపఞ్చకజ్ఞానం అనుగ్రహించారు.

**జ.** ఈ శీలమిల్లా పాశురాలలో మొదటి పాశురములోనే అర్థపఞ్చకజ్ఞానం అనుగ్రహించారు.

**125.** ఈ క్రింది వాటిని జతపరచండి:

| | |
|---|---|
| అ) వారాయ్ | స్వస్వరూపజ్ఞానమ్ |
| ఆ) నారాయణా | పరస్వరూపజ్ఞానమ్ |
| ఇ) శిరియన్ | ఉపాయస్వరూపజ్ఞానమ్ |
| ఈ) శెయ్ వినైయో పెరితాల్ | ఫలస్వరూపజ్ఞానమ్ |
| ఉ) కాణ | విరోధిస్వరూపజ్ఞానమ్ |

**జ.**
అ) వారాయ్ - ఉపాయస్వరూప జ్ఞానమ్
ఆ) నారాయణ - పరస్వరూప జ్ఞానమ్
ఇ) శిరియన్ - స్వస్వరూప జ్ఞానమ్
ఈ)శెయ్ వినైయో పెరితాల్ - విరోధి స్వరూప జ్ఞానమ్.
ఉ)కాణ - ఫల స్వరూప జ్ఞానమ్.



# తి.మొ.(4-7) అవతారిక, తి.మొ.(4-7-1)

## ప్రశ్నలు & జవాబులు

**126.** ఆళ్వార్లు భగవద్దర్శనం ఎందుకు కోరుకుంటున్నారు?

**జ.** ఆళ్వార్లు అనన్యప్రయోజనంగా భగవద్దర్శనం కోరుకుంటున్నారు.



## తి.మొ.(4-7-2), తి.మొ.(4-7-3)

### ప్రశ్నలు & జవాబులు

**127.** ఆళ్వార్లు ఏమి వినాలనుకుంటున్నారు? ఏమి చూడాలనుకుంటున్నారు?

**జ.** ఆళ్వార్లు పరమాత్మ యొక్క తిరువాక్కు వినాలకుంటున్నారు. పరమాత్మ నడకల సౌందర్యము చూడాలనుకుంటున్నారు.

**128.** ఎంత అనుభవించినా తీరని ఆనందం ఎక్కడ దొరుకుతుంది?

**జ.** ఎంత అనుభవించినా తీరని ఆనందం పరమాత్మ కళ్యాణ గుణముల (భగవద్విషయం) లోనే దొరుకుతుంది.

**129.** ఆనందానికి ఉండే దోషాలేమిటి?

**జ.** ఆనందానికి రెండు దోషాలు ఉంటాయి (1) ఒకటి అనుభవిస్తూ కూడా వేరొకటి కావాలినిపించడం, (2) ఎంత అనుభవించిన తృప్తి లేకుండా ఇంకాకావాలి అనిపించటం.

**130.** ఈనాటి పాశురాలలో పరమాత్మను ఏవిధంగా సంభోదించారు?

**జ.** ఈనాటి పాశురాలలో పరమాత్మను
వళ్ళలేయో - ఉదారుడా, వామనా - ఓవామనా అని రెండవ పాశురములో,
ఎందాయ్ - నాస్వామి, తామోదారా - దామోదరుడా అని మూడవ పాశురములో
సంభోదించారు ఆళ్వార్లు.



## తి.మొ.(4-7-4), తి.మొ.(4-7-5), తి.మొ.(4-7-6)

### ప్రశ్నలు & జవాబులు

131. బ్రహ్మాదులకుండే రెండు లక్షణములు ఏమిటి?
జ. ఆర్థిత్వము, సామర్థ్యము

132. పరమాత్మ దర్శనం ______కి కూడా దుర్లభమ్.
జ. బ్రహ్మాందాదులకి.

133. మనం చూడాలంటే దర్శనమిస్తాడా స్వామీ?
జ. పరమాత్మ నిర్హేతుక కృప,జాయమాన కటాక్షం వల్లనే మనకు పరమాత్మ దర్శనం లభిస్తుంది.

134. సర్వేశ్వరుడు తన ______, ______ మరియు ______ అంతటా పరిపూర్ణంగా వ్యాపించి ఉన్నాడంటున్నారు ఆళ్వార్లు.
జ. మనస్సు, ఆత్మ లోనూ మరియు అంతర, బాహ్యఇంద్రియములలోను.

**తి.మొ.(4-7) శీలమిల్లా పాశురముల అనుసంధానం -**
https://www.youtube.com/watch?v=ZYqyOKo-e74&list=PLaXO6I4dXRbkSyXETManfhxRICI99SfTG&index=7
**తి.మొ.(4-7) శీలమిల్లా పదికం ప్లేలిస్టు -**
https://www.youtube.com/playlist?list=PLaXO6I4dXRbkSyXETManfhxRICI99SfTG



## తి.మొ.(4-7-7), తి.మొ.(4-7-8)

### ప్రశ్నలు & జవాబులు

**135.** ఆళ్వార్లు ఏమి పొందారు?

**జ.** ఆళ్వార్లుపరిమళించే తులసిమాలాలంకృత డవైన స్వామి ని సేవించి స్వేచ్ఛంగా తెలుసుకొని జన్మ,మరణ పరిభ్రమణము నుంచి తప్పించుకునే భక్తి,రూపాపన్న జ్ఞానం(అర్థపఞ్చకజ్ఞానం)పొందెను అన్నారు పరమాత్మ తో ఆళ్వార్లు.

**136.** వారికి ఏమి లభించలేదు?

**జ.** విలక్షణమైన తులసి మాలగల పరమాత్మ ను ప్రత్యక్షంగా ఈభూలోకంలోనే దర్శించి ఏనిమిది దిక్కు ల నుండి పుష్పములు తెచ్చి సమర్పించి సుత్తించి ఆడి,పాడే విధంగా శ్రియఃపతి శ్రీపాద కైంకర్యము లభించలేదు అన్నారు.

**137.** జ్ఞానమ్, యాధాత్మ జ్ఞానమ్ అంటే ఏమిటి?

**జ.** జ్ఞానమ్ - ఏదైనా ఒక విషయం గురించి తెలుసుకోవాటం.
యధాత్మ్య జ్ఞానమ్ - తెలిసిన విషయంలో ఉన్న సారము అంత గ్రహించటం.

**138.** అర్థపఞ్చకజ్ఞానమ్ నేటి పాశురం ఆధారంగా క్లుప్తంగా వ్రాయండి.

**జ.** అర్థపఞ్చకజ్ఞానమ్ అంటే (1) స్వస్వరూప జ్ఞానం (2) పర స్వరూప జ్ఞానం (3) ఉపాయ స్వరూప జ్ఞానం (4) ఫల స్వరూప జ్ఞానం (5) విరోధి స్వరూప జ్ఞానము. పరమాత్మను చేరుకోవాడానికి ఈ ఐదు తెలుసుకోవాలి



# తి.మొ.(4-7-9), తి.మొ.(4-7-10), తి.మొ.(4-7-11)

## ప్రశ్నలు & జవాబులు

**139.** ఎదుటి మనిషి కష్టంలో ఉంటే ఏం చేయాలి?

**జ.** చూసి సహించలేక ఏదైనా సహాయం చేయాలి.

**140.** ఆళ్వార్ల దుఃఖపూరితమైన ఈ పాశురాలు సేవించినవారికి ఏమి లభిస్తుంది?

**జ.** శ్రీ వైకుంఠం.

**131.** ఆళ్వార్ల దగ్గర ఏం లేవంటున్నారు?

**జ.** కర్మ జ్ఞాన భక్తి యోగాలు

**132.** మాఱన్ అనగా _______.

**జ.** (సంసారాన్ని) జయించిన వారు

**133.** పాశురములో కర్మ - జ్ఞాన - భక్తి యోగములను సూచించే పదములు వ్రాయండి.

**జ.** కర్మయోగము - ఇడకిలేన్ - అన్నము పెట్టనివాడనైతిని.
ఒన్రు అట్టకిల్లేన్ - నీరు పోయని వాడనైతిని.
జ్ఞాన యోగము కడవనాకి - శాస్త్ర వశ్యుడనైతిని
భక్తి యోగము పూప్పఱిత్తు ఏత్తకిల్లేన్ - పూలు సంపాదించి స్తుతింపనైతిని



*1. ఏరాళుం ఇరై యెనుం । దిశై ముగనుం తిరు మగళుం ।
కూరాళుం తని ఉడంబన్ । కులం కులమా అశురర్ గళై ॥
నీరా కుంబడి యాగ । నిరుమిత్తు ప్పడై తొట్ట ।
మారాళన్ కవరాద । మణి మామై కురైవిలమే ॥ (2) 3308

2. మణిమామై కురై విల్లా । మలర్ మాదర్ ఉరై మార్బన్ ।
అణిమాన త్తడవరై తోళ్ । అడలాజి* త్తడ క్కైయన్ ॥
పణిమానం పిజై*యామే । అడియేనై ప్పణి కొండ ।
మణి మాయన్ కవరాద । మడ నెంజాల్ కురై విలమే ॥

3. మడనెంజాల్ కురై విల్లా । మగళ్ తాయ్ శెయిదు ఒరు పేయ్ చ్చి ।
విడనంజ ములై శువైత్త । మిగు జ్ఞాన చిరుకుజ*వి॥
పడ నాగత్తు అణై కిడంద । పరువరై త్తోళ్ పరం పురుడన్ ।
నెడు మాయన్ కవరాద । నిరై వినాల్ కురై విలమే ॥

4. నిరై వినాల్ కురైవిల్లా । నెడుం పణై త్తోళ్ మడప్పిన్నై ।
పొరై ఇనాల్ ములై అణై వాన్ । పొరువిడై ఏజ్* అడర్త్తు ఉగంద ॥
కరై ఇనార్ తువర్ ఉడుక్కై । కడై యావిన్ కజి* కోర్కై ।
శరై ఇనార్ కవరాద । తళిర్ నిరత్తాల్ కురై విలమే ॥

5. తళిర్ నిరత్తాల్ కురై విల్లా । తని చ్చిరైయిల్ విళ ప్పుర్త్త ।
కిళి మొజి*యాళ్ కారణమా । కిళర్ అరక్కన్ నగర్ ఎరిత్త ॥
కళి మలర్ తుజా*య్ అలంగల్ । కమజ్* ముడియన్ కడల్ జ్ఞాలత్తు ।
అళిమిక్కాన్ కవరాద । అరివినాల్ కురైవిలమే ॥

6. అరివినాల్ కురై విల్లా । అగల్ జ్ఞాలత్తవర్ అరియ ।
నెరి ఎల్లాం ఎడుత్తురైత్త । నిరై జ్ఞానత్తు ఒరు మూర్తి ॥
కురియ మాణురువాగి । కొడుం గోలాల్ నిలం కొండ ।
కిరి అమ్మాన్ కవరాద । కిళర్ ఒళియాల్ కురైవిలమే ॥

7. కిళరొళి యాల్ కురై విల్లా । అరి యురువాయ్ కిళరం దెజుం*దు ।
కిళరొళియ ఇరణి యనదు । అగల్ మార్వం కిజి*త్తు ఉగంద॥
వళరొళియ కనలాజి* । వలంబురియన్ మణినీల ।
వళర్ ఒళియాన్ కవరాద । వరి వళైయాల్ కురైవిలమే॥

8. వరివళై యాళ్ కురైవిల్లా । పెరు ముజ* క్కాల్ అడంగారై ।
ఎరి అజ*లం పుగ ఊది । ఇరు నిలమున్ తుయర్ తవిర్త ॥
తెరి వరియ శివన్ పిరమన్ । అమరర్ కోన్ పణిం దేత్తుం ।
విరి పుగజా*న్ కవరాద । మేగలై యాల్ కురై విలమే ॥

9. మేగలై యాల్ కుఱైవిల్లా । మెలిపుర్త్ఱి అగల్ అల్గుల్ ।
పోక మగళ్ పుగజ్* తంద్దై । విరల్ వాణన్ పుయం తుణిత్తు ॥
నాగమిశై తుయిల్వ్వాన్ పోల్ । ఉలగెల్లాం నన్గు ఒడుంగ ।
యోగు అణై వాన్ కవరాద । ఉడంబినాల్  కుఱై విలమే ॥

10. ఉడంబినాల్ కుఱై విల్లా । ఉయిర్ పిరింద మలై తుండం ।
కిడందన పోల్ తుణి పలవా । అశురర్ కుజాం* తుణిత్తు గంద ॥
తడం పునల శడై ముడియన్ । తని ఒరు కురుగూర్ అమరందు రైయుం ।
ఉడంబుడై యాన్ కవరాద । ఉయిరినాల్ కుఱై విలమే ॥

*11.  ఉయిరినాల్ కుఱైవిల్లా । ఉలగేజు* తన్నుళ్ ఒడుక్కి ।
తయిర్ వెణ్ణయ్ ఉండానై । త్తడం కురుగూర్ చడగోపన్ ॥
శెయిరిల్ శొల్ ఇశై మాలై । ఆయిరత్తుళ్ ఇప్పత్తాల్ ।
వయిరం శేర్ పిరప్పు అరుత్తు । వైకుందం నణ్ణువరే ॥ (2) 3318

# తి.మొ.(4-8) ఏఱాళుమ్ పాశురాలు

# తి.మొ.(4-8) అవతారిక, తి.మొ.(4-8-1), తి.మొ.(4-8-2)

## ప్రశ్నలు & జవాబులు

**134.** తన శరీరకాంతి, మనసు అక్కర్లేదు అని పరాఙ్కుశ నాయిక  ఎందుకంటున్నారు?

**జ.** విరోధి నిరసన శీలుడు, అత్యంత గుణవంతుడు, శ్రియఃపతి అయిన పరమాత్మ ఆదరించని తన శరీరకాంతి, మనస్సు తనకక్కరలేదు అని పరాంకుశ నాయిక అంటున్నారు.

**135.** నేటి పాశుర వ్యాఖ్యానంలో ప్రస్తావించిన పూర్వాచార్యులెవరు?

**జ.** నేటి పాశుర వ్యాఖ్యానంలో ప్రస్తావించిన పూర్వాచార్యులు స్వామి ఆళవందార్లు, స్వామి ఎమ్బెరుమానార్లు, స్వామి ఆచ్చాన్ గారు.

**136.** 1, 2 పాశురములలో పరమాత్మ యొక్క ______, ______ (గుణాలు) తెలియచేసారు.

**జ.** 1, 2 పాశురాలలో పరమాత్మ యొక్క విరోధి నిరసన శీలత్వం, చక్రధారియైన శ్రియఃపతిత్వం తెలియచేసారు.

**137.** నేటి వ్యాఖ్యానంలో భరిణెను ______తో, దానిలోని చందనమును ______తోనూ పోల్చారు.

**జ.** నేటి వ్యాఖ్యానంలో భరిణెను ఆళ్వార్ మనస్సుతో, దానిలోని చందనమును పరమాత్మ యొక్క స్మృతులతోనూ పోల్చారు.



# తి.మొ.(4-8-3), తి.మొ.(4-8-4)

## ప్రశ్నలు & జవాబులు

**138.** కడైయావిన్, కళ్ళికోల్ల్కై, శఱైయినార్ అంటే ఏమిటి?

**జ.** వెదురు గొట్టము, వేణువు ముల్లుకర్ర, శెంగోల్ నడుముకు గజ్జలు కట్టుకున్నవాడు

**139.** 3వ పాశురములో పరమాత్మను ఏమని సంభోదించారు?

**జ.** పరమ్ పురుడన్,నెడుమాయన్

**140.** 3,4 పాశురాలలో పరమాత్మ యొక్క ______, ______ అనే చేష్టితములు చెప్పారు.

**జ.** పూతన సంహారం, సప్త వృషభ భంజన

**141.** ఈనాటి పాశురాలలో పరాఙ్కుశనాయిక ఏమి-ఏమి ఒద్దంటున్నారు?

**జ.** తన స్త్రీత్వము, చిగురు వంటి మేని కాంతి.



# తి.మొ.(4-8-5), తి.మొ.(4-8-6)

## ప్రశ్నలు & జవాబులు

**142.** మనకు ఎటువంటి జ్ఞానముండాలి?
**జ.** భగవదనుగ్రహం మనమీద పడటానికి సహాయపడే టటువంటి జ్ఞానం ఉండాలి.

**143.** 1,4 పాశురములలో ఆళ్వార్లు తమ శరీరకాంతి ఒద్దనుటలో వ్యత్యాసమేమిటి?
**జ.** 1వ పాశురములో ఆళ్వార్లు తమ శరీర కాంతిని గురించి, 4 వ పాశురములో శరీర కాంతి యొక్క దట్టత గురించి తెలియజేశారు.

**144.** 5,6 పాశురములలో ఏమి ఒద్దంటున్నారు నాయిక?
**జ.** 5వ ఈ పాశురములో జ్ఞానమును, 6వ పాశురములో శరీర శోభను వద్దంటున్నారు ఆళ్వార్ నాయిక.

**145.** 5,6పాశురాలలో ఏ అవతారాలను గురించి ప్రస్తావించారు?
**జ.** 5వ పాశురములో రామావతారము, 6 వ పాశురములో కృష్ణ, వామన అవతారాలు గురించి ప్రస్తావించారు.



## తి.మొ.(4-8-7), తి.మొ.(4-8-8)

### ప్రశ్నలు & జవాబులు

**146.** హిరణ్యకశిపుని సంహారం తర్వాత నరసింహస్వామి ఎందుకు సంతోషించారు?

**జ.** హిరణ్యకశిపుని వధించి తన ఆశ్రితుడు అయిన ప్రహ్లాదాళ్వాన్ విరోధిని పోగొట్టగలిగేనని, ముందుగా తన తండ్రిని వధించ వద్దు అనకుండా, తన తండ్రి వధ అనంతరం తండ్రి యొక్క పాపాలు నశించేలా చేయమని అడిగినందుకు నరసింహా స్వామి సంతోషించారు.

**147.** శంఖు-చక్రాలు ఎందుకు నిప్పులు గ్రక్కుతూ కాంతివంతంగా ఉన్నాయి?

**జ.** హిరణ్యకశ్యపుని సంహారం అనే పరమాత్మ కైంకర్యము నఖములకే దక్కినాయి. మాకు దక్కలేదు. పరమాత్మ కైంకర్యానికి ఉపయోగపడనటువంటి మేము ఎందులకు అని శంఖు, చక్రాలు నిప్పులు గ్రక్కుతూ కాంతివంతంగా ఉన్నాయి.

**148.** నరసింహా స్వామి ఎందుకు దేదీప్యమానంగా వెలిగిపోతున్నారు? (రెండు కారణాలూ వ్రాయండి)

**జ.** తన చేతి యందు ఉండి ప్రకాశించే శంఖు చక్రాలను ఊరడించడానికి తన దివ్య తిరుమేని కాంతిని పెంచి వేశాడు నరసింహా స్వామి. తన ఆశ్రితుడు అయిన ప్రహ్లాదాళ్వాన్ ఆర్తిని తీర్చామనే ఆనందంతో దేదీప్రమానంగా నరసింహాస్వామి వెలిగి పోతున్నాడు.





4-8
ERALUM

రుక్మిణి పిరాట్టి, సీతా పిరాట్టి ఇరువురూ పొందిన ఫలం తానొక్కతే పొందాలి అని ఆశ!!!
ఏమిటి వారు పొందిన ఫలం?
ఎవరు పొందాలనుకుంటున్నారు??

తి.మొ.(4-8-7)పాశురంలో "వృద్ధిచెందే తేజస్సుతో ఏ లోటూలేకుండా నరసింహరూపంలో ఆవిర్భవించి, ప్రకాశవంతమైన హిరణ్యకశిపుని విశాల వక్షస్థలమును చీల్చి, ఆనందించినవాడు; వర్ధిల్లుచున్న కాంతితో నిప్పులు గ్రక్కే (సుదర్శన)చక్రము-(పాఞ్చజన్య) దక్షిణావృత శంఖము కలవాడు; నీలమణివంటి దేదీప్యమానమైన కాంతి కల ఆ స్వామి అపేక్షించని గాజులతో నాకేమి పని?" అంటున్నారు పరాఙ్కుశనాయిక.




తి.మొ.(4-8-8)పాశురంలో "దక్షిణావృత శంఖము యొక్క నిండైన గొప్పధ్వని వలన (ఆశ్రితుల యొక్క)శత్రువుల మనస్సులో భయమనే నిప్పును ప్రవేశపెట్టి, విశాలమైన భూమియందున్న దుఃఖమును పోగొట్టినవాడు; తెలుసుకొనుటకు శక్యం కాని బ్రహ్మరుద్రేంద్రాదులు కూడా నమస్కరించి, స్తుతించే గొప్పకీర్తి కలవాడు అయిన సర్వేశ్వరుడు ఆదరించని అందమైన వస్త్రంతో నాకేమి ప్రయోజనమ్?" అంటూ చింతిస్తున్నారు పరాఙ్కుశనాయిక.








PASURAM
7,8

15-5-2022






ADIYEN NAMBURU SIRISHA
RAMANUJA DASI GUNTUR

# తి.మొ.(4-8-7), తి.మొ.(4-8-8)

## ప్రశ్నలు & జవాబులు

149. సీతాపిరాట్టి, రుక్మిణి పిరాట్టి వలె తాను కూడా శంఖనాదం, ధనుష్టంకారం వినాలని ఆణ్డాళ్ నాచ్చియార్ కోరుకోవడంలోని ఆంతర్యాన్ని వివరించిన పూర్వాచార్యులు ఎవరు?

జ. పరాశర భట్టర్, నంబిళ్ళై గారు అనే పూర్వాచార్యులు.

**తి.మొ.(4-8) ఏఱాళుమ్ పాశురముల అనుసంధానం -**
https://www.youtube.com/watch?v=eOxJN5i8THQ&list=PLaXO6I4dXRblE8dKIeUPrWkureAjOSeLg&index=8

**తి.మొ.(4-8) ఏఱాళుమ్ పదికం ప్లేలిస్టు -**
https://www.youtube.com/playlist?list=PLaXO6I4dXRblE8dKIeUPrWkureAjOSeLg



## తి.మొ.(4-8-9), తి.మొ.(4-8-10), తి.మొ.(4-8-11)

### ప్రశ్నలు & జవాబులు

**150.** ఆత్మ ఎందుకు నిత్యమైనది?

**జ.** పరమాత్మ సంకల్పం చేత మాత్రమే ఆత్మ నిత్యమైనది.

**151.** పరమాత్మ శేషశాయిగా యోగనిద్రలో ఏమాలోచిస్తున్నాడు?

**జ.** ఈ జీవుల గురించి ఆలోచిస్తూ, ఈ బాణాసురుడు లాంటివారు వస్తూనే ఉంటారు. కనుక ఈ జీవులు నన్ను చేరాలంటే ఉపాయం ఏమిటి అని, లోకం అంతా సుఖంగా ఉండాలని పరమాత్మ శేషశాయి గా యోగ నిద్రలో ఉండి ఉపాయాన్ని ఆలోచిస్తూ ఉన్నాడు.

**152.** 11వ పాశురములో పరమాత్మ వైభవాన్ని అనుగ్రహిస్తూ ముందుగా _______, తర్వాత _______ చెప్పారు.

**జ.** ముందుగా సర్వలోక రక్షణ, తర్వాత నవనీత భక్షణ గురించి చెప్పారు.

**153.** 9,10 పాశురాలలో ఏమి వద్దంటున్నారు నాయిక?

**జ.** 9వ పాశురములో పరమాత్మ ఆదరించని శరీరాన్ని, 10వ పాశురంలో పరమాత్మ ఆదరించని ఆత్మ తనకొద్దు అంటున్నారు ఆళ్వార్ నాయిక.

**154.** "శెయిరిల్ శొల్" అంటే ఏమిటి? ఎందుకన్నారు?

**జ.** "శెయిరిల్ శొల్" అంటే దోషం లేని మాటలు. ఆత్మ ఆత్మీయములు నాకు వద్దు అన్న ఆళ్వార్ల మాట వాస్తవమైనది. అందులో ఏమీ అసత్యం లేదు కనుక శెయిరిల్ శొల్ అన్నారు.



*1. నణ్ణాదార్ మురు వలిప్ప । నల్ ఉర్ట్రార్ కరైందు ఏంగ ।
ఎణ్ణారా తుయర్ విళైక్కుం । ఇవై ఎన్న ఉలగు ఇయర్కై ॥
కణ్ణాలా కడల్ కడైందాయ్ । ఉన కజ*ర్కే వరుం బరిశు ।
తణ్ణావాదు అడియేనై । పణి కండాయ్ శామారే ॥ (2) 3319

2. శామారుం కెడు మారుం । తమర్ ఉర్ట్రార్ తలై తలై ప్పెయిదు ।
ఏమారి కిడందు అలర్టుం । ఇవై ఎన్న ఉలగు ఇయర్కై ॥
ఆమారు ఒన్రు అరియేన్ నాన్ । అరవణై యాయ్ అమ్మానే ।
కూమారే విరై కండాయ్ । అడియేనై క్కురిక్కొండే ॥

3. కొండాట్టుం కులం పునైయుం । తమర్ ఉర్ట్రార్ విజు* విదియుం ।
వండార్ ప్పూంగుజ* లాళుం । మనై ఒజి*య ఉయిర్ మాయ్ దల్ ॥
కండు ఆర్ట్రేన్ ఉలగు ఇయర్కై । కడల్ వణ్ణా అడియేనై ।
పండేపోల్ కరుదాదు । ఉన్ అడిక్కే కూయ్ ప్పణికొళ్ళే ॥

4. కొళ్ళెన్రు కిళరందు ఎజుం*ద । పెరుం శెల్వం నెరుప్పాగ ।
కొళ్ళెన్రు తమ మూడుం । ఇవై ఎన్న ఉలగి యర్కే ॥
వళ్ళలే మణి వణ్ణా । ఉన కజ*ర్కే వరుం బరిశు ।
వళ్ళల్ శెయిదు అడియేనై । ఉన దరుళాల్ వాంగాయే ॥

5. వాంగునీర్ మలర్ ఉలగిల్ । నిర్పనవుం తిరి వనవుం ।
ఆంగు ఉయిర్ గళ్ పిరప్పు ఇరప్పు । ప్పిణి మూప్పాల్ తగర్ ప్పుణ్ణుం ॥
ఈంగు ఇదన్మేల్ వెం నరగం । ఇవై ఎన్న ఉలగియర్కై ।
వాంగెనై నీ మణి వణ్ణా । అడి ఏనై మరుక్కేలే ॥

6. మరుక్కి వల్ వలై పడుత్తి । కుమై త్తిట్టు కొన్రు ఉణ్బర్ ।
అర ప్పొరుళై అరిందు ఓరార్ । ఇవై ఎన్న ఉలగి యర్కై ॥
వెరి త్తువళ ముడియానే । వినై ఏనై ఉనక్కు అడిమై
అర క్కొండాయ్ । ఇని ఎన్నారముదే । కూ యరుళాయే ॥

7. ఆయే ఇవ్వులగత్తు । నిర్పనవుం తిరి వనవుం ।
నీయే మర్ట్రొరు పొరుళుం । ఇన్రి నీ నిన్ర మైయాల్ ॥
నోయే మూప్పు పిరప్పు ఇరప్పు । పిణియే ఎన్రివై ఒజి*య ।
కూయే కొళ్ అడియేనై । క్కొడు ఉలగం కాట్టేలే ॥

8. కాట్టి నీ కరందు ఉమిజుం* । నిలం నీర్ తీ విశుంబు కాల్ ।
ఈట్టి నీ వైత్త మైత్త । ఇమైయోర్ వాజ్* తని ముట్టై ॥
కోట్టై ఇనై కజి*త్తు । ఎన్నై ఉన్ కొజుం* శోది ఉయరత్తు ।
కూట్టరియ తిరు వడిక్కళ్ । ఎంజాన్రు కూట్టుదియే ॥

# తి.మొ.(4-9) నణ్ణాదార్ పాశురాలు

9. కూట్టుది నిన్ కురై కజ*ల్ గళ్ । ఇమైయోరుం తొజా* వకై శెయిదు ।
ఆట్టుది నీ అరవణై యాయ్ । అడియేనుం అఃదు అరివన్ ॥
వేట్కై ఎల్లాం విడుత్తు । ఎన్నై ఉన్ తిరువడియే శుమజుం*దుల ।
కూట్టరియ తిరువడి క్కళ్ । కూట్టినై నాన్ కండేనే ॥
10. కండు కేట్టు ఉర్ట్రు మోందు  ఉండు ఉజ*లుం । ఐం కరువి
కండ ఇన్బం । తెరి వరియ । అళవిల్లా చిర్ట్రిం బం ॥
ఒండొ డియాల్  తిరు మగళుం । నీయుమే నిలా నిర్ప్ప ।
కండ శదిర్ కండు ఒజిం*దేన్ । అడైందేన్ ఉన్ తిరు వడియే ॥
*11. తిరు వడియై నారణనై । కేశవనై ప్పరం శుడరై ।
తిరువడి శేర్వ్వదు కరుది । చ్చెజుం* కురుగూర్ చడగోపన్ ॥
తిరువడి మేల్ ఉరైత్త తమిజ్* । ఆయిరత్తుళ్ ఇప్పత్తుం ।
తిరువడియే అడై విక్కుం । తిరువడి శేరుందు ఒన్రు మినే ॥ (2)  3329

# తి.మొ.(4-9) అవతారిక, తి.మొ.(4-9-1)

## ప్రశ్నలు & జవాబులు

**155.** మనం దేనికి దుఃఖించాలి?
**జ.** మనం భగవద్విషయమునందు ప్రావణ్యం వదిలి ఇతర విషయముల యందు పొంగు, కుంగు చూపుతున్నందు కు దుఃఖించాలి.

**156.** ఆళ్వార్లు ఇప్పటి వరకు ముమ్మార్లు ఆర్తిని అనుభవించారు... ఎప్పుడెప్పుడు?
**జ.** ఆళ్వార్లు ఇప్పటివరకూ తి.మొ.(3-2) (మున్నీర్, ప్రకృతి సంబంధం వల్ల), తి.మొ.(4-7) (శీలమిల్లా, భగవద్విశ్లేషణము వల్ల), తి.మొ.(4-9) (నణ్ణాదార్, లోకుల దుఃఖము చూసి) ముమ్మారు ఆర్తిని అనుభవించారు.

**157.** నేటి వ్యాఖ్యానంలో ప్రస్తావించిన పూర్వాచార్యులెవరు?
**జ.** నేటి వ్యాఖ్యానం లో ప్రస్తావించిన పూర్వాచార్యులు స్వామి ఎంబార్లు, స్వామి కూరత్తాళ్వాన్లు ,స్వామి పరాశరభట్టరు వారు.

**158.** వనవాస ప్రారంభంలో శ్రీరామచంద్రుడు వనవాసాన్ని గొప్పగా ఎందుకు భావించారు?
**జ.** వనవాస ప్రారంభంలో శ్రీరామచంద్రుడు ఆశ్రితజన సంశ్లేషము లభిస్తుందని, సాధుజన సంరక్షణ చేయవచ్చని వనవాసాన్ని గొప్పగా భావించాడు.



# తి.మొ.(4-9) అవతారిక, తి.మొ.(4-9-1)

## ప్రశ్నలు & జవాబులు

**159.** నేటి గుణానుభవం ద్వారా మనం ఏమి నేర్చుకోవాలి?

**జ.** నేటి గుణానుభవం ద్వారా మనం లౌకిక విషయంలో పొంగు,కుంగు లేకుండా ఉండాలి.సర్వేశ్వరుడే నిరపాధిక బంధవని గర్తించి భగవదాశ్రితులనే మనబంధువులుగా గుర్తించాలి. అందుకు గాను నిత్యకాలక్షేపంతో భగవద్గుణానుభవం లోనే ప్రొద్దుపుచ్చుకోవాలని నేర్చుకోవాలి.



# తి.మొ.(4-9-2), తి.మొ.(4-9-3), తి.మొ.(4-9-4)

## ప్రశ్నలు & జవాబులు

**160.** సంపద, గృహం, భార్యా-బిడ్డలు ఎన్ని ఉన్నా _______ని ఆపలేరు.

**జ.** మరణాన్ని.

**161.** డబ్బు అశాశ్వతమ్ అని తెలిసినా ఎవరు దాన్నే కోరుకుంటారు? అసలు కోరవలసినది ఏమిటి?

**జ.** ఈ లోకులు స్వామి నీవే పిలిపించుకొని, ఆజ్ఞాపించి నీ శ్రీపాద కైంకర్యములో అన్వయించుకోవలసినది అని పరమాత్మ యొక్క నిత్య కైంకర్యమును మనము కోరుకోవాలి.

**162.** మనం పొందే ఫలము (కైంకర్యము) కు కారణమ్ _______.

అ) కర్మయోగం　　ఆ) జ్ఞానయోగం

ఇ) భక్తియోగం　　ఈ) భగవత్ కృప

**జ.** ఈ) భగవత్ కృప.

**163.** నేటి పాశురాలలో పరమాత్మను ఆళ్వార్లు ఏమని సంబోధించారు?

**జ.** అరవణైయాయ్ - అనంత శాయి

అమ్మానే - స్వామీ

కడల్వణ్ణా - సముద్ర వర్ణుడా

వళ్ళలే - ఉదారుడా

మణివణ్ణా - మణి వర్ణుడా.



# తి.మొ.(4-9-5), తి.మొ.(4-9-6), తి.మొ.(4-9-7)

## ప్రశ్నలు & జవాబులు

**164.** అసలు దుఃఖమే లేని చోటు అనేది ఉంటుందా?
**జ.** అసలు దుఃఖమే లేని చోటు ఉంటుంది. అది పరమ పదం.

**165.** పరమాత్మతో ఆళ్వార్లు తమను ఎక్కడికి తీసుకెళ్ళమంటున్నారు?
**జ.** పరమాత్మతో ఆళ్వార్లు తమను సంసారుల దోషములను చూసి వారి మధ్య నుండి తను తీసుకు పొమ్మని ప్రార్థిస్తున్నారు ఆళ్వారులు.

**166.** ప్రకారి - ప్రకారములు, విశేష్యము - విశేషణములు ఏమిటి?
**జ.** ప్రకారి - పరమాత్మ,
ప్రకారములు - జీవాత్మలు,
విశేష్యము - పరమాత్మ,
విశేషణములు - జీవాత్మలు.

**167.** "నోయ్, మూప్పు, పిఱప్పు, ఇఱప్పు, ప్పిణి" అంటే ఏమిటి?
**జ.** నోయ్ - మనసుకు వచ్చే వ్యాధి.
మూప్పు - వ్యా ర్థక్య ము.
పిఱప్పు - జననము
ఇఱప్పు - మరణము
ప్పిణి - శరీరానికి వచ్చే వ్యాధి.



## తి.మొ.(4-9-8), తి.మొ.(4-9-9)

### ప్రశ్నలు & జవాబులు

**168.** దేవతలకే చేర సాధ్యం కాని పరమపదం చేరుట ఎలా?

**జ.** దేవతలకే చేర సాధ్యం కాని పరమపదం పరమాత్మను ఆశ్రయించి శ్రీపాదములను పట్టుకుంటే చేర గలము.

**169.** "ఒక పిచ్చుక అల్లిన గూడే విప్పలేకపోతే, సర్వేశ్వరుడు మన కర్మానుగుణంగా అల్లిన ఈ సంసారం అనే గూడు విప్పగలమా!" అని ఎవరన్నారు?

**జ.** పిళ్ళై నరయూరఱైయర్ అనే మహాపురుషులు అన్నారు.

**170.** పఞ్చభూతాలకు సూక్ష్మ అవస్థలను ______ అంటారు.

**జ.** పఞ్చభూతాలకు సూక్ష్మ అవస్థలను తన్మాత్రలు అంటారు.

**171.** పఞ్చతన్మాత్రలు మహాభూతములుగా మారుటకు ______, ______ విధానాలుంటాయి అని ఉపనిషత్తులలో, పురాణాలలో తెలుపబడింది.

**జ.** పఞ్చతన్మాత్రలు మహా భూతములుగా మారుటకు త్రివృతకరణము , పంచీకరణము విధానాలు ఉంటాయి. అని ఉపనిషత్తులలో పురాణాలలో తెలుపబడింది.

**172.** ఈ నణ్ణాదార్ పాశురాలలో ఆళ్వార్లకు పరమాత్మ దర్శనం లభించినట్లు ఏ పాశురములో అనుగ్రహించారు?

**జ.** ఈ నన్నా దార్ పాశురాలలో ఆళ్వారుల కు పరమాత్మ దర్శనం లభించినట్లు తొమ్మిదవ పాశురములో అనుగ్రహించారు.



## తి.మొ.(4-9-10), తి.మొ.(4-9-11)

### ప్రశ్నలు & జవాబులు

173. ఆళ్వార్లు ఏమి వదిలేసారు?

జ. ఆళ్వార్లు పంచేంద్రియాలతో ఆస్వాదించే శబ్దాది విషయాలు (శబ్ద, స్పర్శ, రూప, రస, గంధాలు) ఈ ఐదింటిని వదిలిపెట్టారు.

174. ఏమి పట్టుకున్నారు?

జ. శ్రీదేవి తాయారుల సమేతంగా వేంచేసియున్న పరమాత్మ శ్రీ పాదాలను పట్టుకున్నారు ఆళ్వారులు.

175. ఈ పాశురాలే మనకు విడువలసినదాన్ని విడిచేలా, చేరవలసినదాన్ని చేరేలా చేస్తే, మరి మనం ఏం చేయాలి?

జ. మనం నిత్యం ఈ తి.మొ.(4-9) నన్నాదార్ పాశురాలు సేవిస్తే ఆళ్వారులు ఎలా అయితే భగవత్ అనుభవమును పొంది తృప్తి లయ్యారో అలా మనము కూడా అలాంటి అనుభవమును పొంది తృప్తులవుతాము.

176. ఆళ్వార్ తిరునగరికి ఉన్న ఒక విశేషమేమిటి?

జ. ఇక్కడ మట్టి అలాంటిది. ఇక్కడ ఆ, ఉ, మ ల కలయికగా ప్రణవం ఉద్భవించింది అంటారు ఆ అంటే ఆళ్వారులు ఊ అంటే ఉడయవర్లు (భవిష్యదా చార్యులు) మ అంటే మన వాళ మహా మునులు.



## తి.మొ.(4-9-10), తి.మొ.(4-9-11)

**ప్రశ్నలు & జవాబులు**

177. శబ్దాది విషయములను సూచించే పాశురపదములను వ్రాయండి.

జ. శబ్దాది విషయములను సూచించే పాశుర పదములు

కండు - చూచి,
కేట్టు - విని
ఉత్తు - సృష్టించి
మొందు - ఆఘ్రా నుంచి
ఉండు - భుజించి.

178. "అన్దమిల్ పేరిన్బమ్", "శిత్తిన్బమ్" అంటే అర్థమేమిటి? వేటిని సూచిస్తాయి?

జ. పరమపదము (అంతులేని ఆనందముతో భగవత్ కైంకర్యము చేసుకునే చోటు.) శిత్తి నంబమ్ - కైవల్యము ( అల్పమైన చిన్నదైన ఆనందము ).

**తి.మొ.(4-9) నణ్ణాదార్ పాశురముల అనుసంధానం -**
https://www.youtube.com/watch?v=kPszBkArNU0&list=PLaXO6I4dXRbIADNQx-OZ5TJgJyH3ZFpP2&index=7

**తి.మొ.(4-9) నణ్ణాదార్ పదికం ప్లేలిస్టు -**
https://www.youtube.com/playlist?list=PLaXO6I4dXRbIADNQx-OZ5TJgJyH3ZFpP2



*1. ఒన్రుం దేవుం ఉలగుం  ఉయిరుం మర్ట్రుం । యాదుం ఇల్లా
అన్రు । నాన్ ముగన్  తన్నొడు । తేవర్ ఉలకోడు ఉయిర్ పడైత్తాన్ ॥
కున్రం పోల్ మణి మాడ నీడు । తిరుక్కురుగూర్ అదనుళ్ ।
నిన్ర ఆదిప్పిరాన్ నిర్క । మర్టు ఎద్దై వం నాడుదిరే ॥  (2)  3330
2. నాడి నీర్ వణంగుం దై వముం । ఉమ్మైయుం మున్ పడైత్తాన్ ।
వీడిల్ శీర్ పుగజ్*  ఆదిప్పిరాన్ । అవన్ మేవి ఉరై కోయిల్ ।
మాడ మాలికై శూజం*దు అజ*గాయ । తిరుక్కురు గూర్ అదనై ।
పాడి ఆడి ప్పరవి శెన్మింగళ్ । పల్లుల గీర్ పరందే ॥
3. పరంద  దైవముం పల్లులగుం పడైత్తు । అన్రు ఉడనే విజుం*గి ।
కరందు ఉమిజుం*దు కడందు ఇడందదు కండుం । తెళియ గిల్లీర్ ॥
శిరంగళాళ్  అమరర్  వణంగుం । తిరుక్కురుగూర్  అదనుళ్।
పరన్ తిరమన్రి పల్లులు గీర్ । దైవం మర్టిల్లై పేశుమినే ॥
4. పేశ నిన్ర శివనుక్కుం పిరమన్ తనక్కుం । పిరర్క్కుం
నాయగన్ అవనే । కపాల నన్ మోక్కత్తు । కండు కొణ్మిన్ ॥
తేశ మా మదిళ్ శూజం*ద అజ*గాయ । తిరుక్కురుగూర్ అదనుళ్ ।
ఈశన్ బాల్ ఓరవం పరై దల్ । ఎన్నావదు ఇలింగియర్కే ॥

*5. ఇలింగ త్తిట్ట పురాణ త్తీరుం । శమణరుం శాక్కియరుం ।
వలిందు వాదు శెయ్ వీర్ గళుం । మర్టుం నుం దైవముం ఆగినిన్రాన్ ॥
మలిందు శెన్నెల్ కవరి వీశుం । తిరుక్కురుగూర్ అదనుళ్ ।
పొలిందు నిన్ర పిరాన్ కండీర్ । ఒన్రుం పొయ్యిల్లై పోర్టుమినే ॥  (2)
6. పోర్టి మర్టోర్ దైవం । పేణ ప్పుర త్తిట్టుం । ఉమ్మై ఇన్నే
తేర్టి వైత్తదు । ఎల్లీరుం వీడు పెర్టాల్  ఉలగిల్లై ఎన్రే ॥
శేర్టిల్ శెన్నెల్  కమల మోంగు । తిరుక్కురుగూర్ అదనుళ్ ।
ఆర్టవల్ల వన్ మాయం కండీర్ । అదరిందు అరిందు ఓడుమినే ॥
7. ఓడి యోడి ప్పల పిరప్పుం పిరందు । మర్టోర్ దైవం
పాడి యాడి పణిందు । పల్ పడికాల్ । వజి* ఏరి క్కండీర్ ॥
కూడి వానవర్  ఏత్త నిన్ర । తిరు క్కురుగూర్ అదనుళ్ ।
ఆడు పుళ్ కొడి ఆదిమూర్తిక్కు । అడిమై పుగు వదువే ॥
8. పుక్కు అడిమై ఇనాల్  తన్నై క్కండ । మార్కండేయ నవనై ।
నక్క పిరానుం అన్రుయ్య కొండదు । నారాయణ నరుళే ॥
కొక్కలవర్  తడం తాజై* వేలి । తిరుక్కురు గూర్ అదనుళ్ ।
మిక్క ఆది ప్పిరాన్ నిర్క । మర్టై ద్దై వం విళంబుదిరే ॥

9. విళంబుం ఆరు శమయముం । అవై ఆగియుం మర్ఱుం తన్పాల్ ।
అళందు కాండర్కు అరియ నాగియ । ఆదిప్పిరాన్ అమరుం ॥
వళం గొళ్ తణ్ పడై శూజం*దు అజ*గాయ । తిరుక్కురుగూర్ అదనై ।
ఉళం గొళ్ జ్ఞానత్తు వై మ్మిన్ । ఉమ్మై ఉయ్య కొండు పోగురిలే ॥
10. ఉరువదు ఆవదు ఎత్తేవుం । ఎవ్వుల గంగళుం మర్ఱుం తన్పాల్ ।
మరువిల్ మూర్తి ఓడొత్తు । ఇత్తనైయుం నిన్ర వణ్ణం నిర్కవే ॥
శెరువిల్ శెన్నెల్ కరుంబొ డోంగు । తిరుక్కురుగూర్ అదనుళ్ ।
కురియ మాణురు వాగియ । నీళ్ కుడ క్కూత్తనుక్కు ఆట్చెయ్ వదే ॥
*11. ఆట్చెయిదు ఆజి* ప్పిరానై చేరందవన్ । వణ్ కురుగూర్ నగరాన్ ।
నాట్ కమజ్* మగిజ్* మాలై మార్భినన్ । మారన్ శడగోపన్ ॥
వేట్కై యాల్ శొన్న పాడల్ । ఆయిరత్తుళ్ ఇప్పత్తుం వల్లార్ ।
మీట్చి ఇన్రి వైకుంద మానగర్ । మర్ఱది కై అదువే ॥ (2) 3340

# తి.మొ.(4-10) ఒన్ఱున్దేవుమ్ పాశురాలు

# తి.మొ.(4-10) అవతారిక

## ప్రశ్నలు & జవాబులు

179. గతంలో ఆళ్వార్లు భగవత్ పరత్వ ఉపదేశం ఎప్పుడు చేసారు? ఎలా చేసారు?

జ. గతంలో ఆడవారిలో భగవత్ పరతత్వ ఉపదేశం తి.మొ.(1-1) శృతుల ద్వారా పరమపదంలో పరత్వం. తి.మొ.(2-2) తిన్నన్ వీడు లో అవతారాలలో పరత్వం ఇతిహాస పురాణాల ద్వారా చేశారు.

180. పురాణాలు ఎన్ని? మనకి ప్రమాణమేవి?


జ. పురాణాలు 18. వాటిలో సత్వగుణం ప్రధానమైన ప్రమాణంగా తీసుకోవాలి సాత్విక పురాణాలు, తామస పురాణాలు, రాజస పురాణాలు. మనకు సాత్విక పురాణాలు ప్రమాణములు. అవి (1) విష్ణు పురాణము (2) నారద పురాణము (3) భాగవతము (4) గరుడ పురాణము (5) పద్మ పురాణము (6) వరాహ పురాణములు.

181. ప్రమాణాలు ఎన్ని? అవి ఏవి? మనకు భగవత్ పరత్వ స్థాపనకు వ్యాఖ్యానంలో చెప్పిన ప్రమాణమ్ ఏది?

జ. ప్రమాణలు 3. ప్రత్యక్షము అనుమానము శబ్ద ప్రమాణములు. భగవత్ పరత్వ స్థాపనకు వ్యాఖ్యానంలో చెప్పిన ప్రమాణం శబ్దము అదే వేదము.

182. నేటి వ్యాఖ్యానంలో ప్రస్తావింపబడిన పూర్వాచార్యులెవరు?

జ. నేటి వ్యాఖ్యానంలో ప్రస్తావించబడిన పూర్వాచార్యులు ఎంబార్లు, గోవింద ముని, అకలంకాట్టానాళ్వాన్, త్రిపురా దేవి.



# తి.మొ.(4-10) అవతారిక

## ప్రశ్నలు & జవాబులు

**183.** దేవతాంతరాలను పొయ్యిలో రాళ్ళు వలె తలచినది _______.

**జ.** దేవతాంతరాలను పొయ్యిలో రాళ్ళు వలె తలచినది అకలంకాట్టానాళ్వాన్ భార్య త్రిపురా దేవి.



# తి.మొ.(4-10-1), తి.మొ.(4-10-2)

## ప్రశ్నలు & జవాబులు

**184.** మనం ఎవరిని ఆశ్రయించాలి?
**జ.** మనం జగత్కారణుడు,కల్యాణ గుణాకరుడు, ఉపకారకుడైన శ్రీమన్నారాయణుడినే ఆశ్రయించాలి.

**185.** అందరినీ సృష్టించినది ఎవరు?
**జ.** అందరినీ సృష్టించినది జగత్కారణుడైన ఆ శ్రీమన్నారాయణుడే.

**186.** నేటి పాశుర వ్యాఖ్యానంలో ప్రస్తావింపబడిన పూర్వాచార్యులెవరు?
**జ.** నేటి పాశుర వ్యాఖ్యానంలో ప్రస్తావించిన పూర్వాచార్యులు స్వామి పరాశరభట్టరు, స్వామి ఆచ్చాన్, స్వామి పిళ్ళైయాళ్వాన్లు.

**187.** ముక్తప్రాప్యదేశము ఏది?
**జ.** ముక్తప్రాప్యదేశము ఎత్తైన మేడలు, భవనాలు కలిగి వున్న ఆళ్వారుతిరునగరి.



# తి.మొ.(4-10-3), తి.మొ.(4-10-4)

## ప్రశ్నలు & జవాబులు


**188.** ఈ ఒన్రున్దేవుమ్ పాశురాలు ______ యొక్క అర్థాన్ని తెలుపుతాయి.
**జ.** ఈ ఒన్రున్దేవుమ్ పాశురాలు తిరుమంత్రము యొక్క అర్థాన్ని తెలుపుతాయి.

**189.** మొదటి రెండు పాశురాలలో పరమాత్మ యొక్క ______, 3వ పాశురములో ______, 4వ పాశురములో ______ గుణాలను చెప్పారు.
**జ.** మొదటి రెండు పాశురాలలో పరమాత్మ యొక్క కారణత్వం, 3వ పాశురములో రక్షకత్వం, 4వ పాశురములో శేషత్వం గుణాలను చెప్పారు.

**190.** తిరుక్కురుగూర్ కున్న మిగతా తిరునామాలు వ్రాయండి.
**జ.** తిరుక్కురుగూర్ కున్న మిగతా తిరునామాలు ఆదిక్షేత్రం, వరాహక్షేత్రం, దంతక్షేత్రం, శేషక్షేత్రం, సంగర్ క్షేత్రం.

**191.** 4వ పాశురములో పరాత్పరుడు శ్రీమన్నారాయణుడే అంటూ ______ దృష్టాంతాన్ని అనుగ్రహించారు.
**జ.** 4వ పాశురములో పరాత్పరుడు శ్రీమన్నారాయణుడే అంటూ శివుని యొక్క బ్రహ్మకపాలమోక్ష దృష్టాంతాన్ని అనుగ్రహించారు.

**192.** ఆళ్వార్ తిరునగరిలోని చింతచెట్టుకి ఏమని పేరు?
**జ.** ఆళ్వార్ తిరునగరిలోని చింతచెట్టుకి ఉరంగాపుళి (నిర్ణిద్ర చింతచెట్టు), తిరుపుళిఆళ్వార్ అని పేరు.



## తి.మొ.(4-10-3), తి.మొ.(4-10-4)

### ప్రశ్నలు & జవాబులు

193. "శిరంగళాళ్ అమరర్ వణంగుమ్" దేవతలు కూడా తలవంచి నమస్కరించేది ఎవరికి?

జ. "శిరంగాళాళ్ అమరర్ వణంగుమ్" దేవతలు కూడా తలవంచి నమస్కరించేది ఆళ్వార్ తిరునగరి వేంచేసివున్న పరాత్పరుడైన ఆ శ్రీమన్నారాయణుడికే.

194. నవగరుడసేవ ఎక్కడ, ఎప్పుడు జరుగుతుంది?

జ. నవగరుడసేవ వైశాఖమాస విశాఖా నక్షత్రం నమ్మాళ్వార్ల తిరునక్షత్ర బ్రహ్మోత్సవాల్లో 5వ రోజు జరుగుతుంది.

195. తిరుక్కురుగూర్ లో మూలవర్లు, ఉత్సవర్లు తిరునామాలు వ్రాయండి.

జ. తిరుక్కురుగూర్ లో మూలవర్లు ఆదినాధపెరుమాళ్, ఉత్సవర్లు పొలిన్దనిన్ఱపిరాన్.





4-10
ONRUNDEVUM

PASURAM 4

తి.మొ.(4-10-4)పాశురంలో "(మీచే పరదేవతగా) చెప్పబడుతున్న రుద్రునికి, బ్రహ్మకు, తక్కినవారికి ఆ శ్రియఃపతియే స్వామి; బ్రహ్మకపాలము యొక్క విలక్షణమైన మోక్షమును తెలుసుకోండి; తేజోమయమైన గొప్పదైన ప్రాకారముచేత చుట్టబడి అందముగా ఉన్న తిరునగరియందు వేంచేసి ఉన్న సర్వేశ్వరుని విషయమై, (సర్వేశ్వరుడు కాడు అనే) ఒక దోషమును చెప్పడం చేత లింగాన్ని దేవతగా కల మీకు ఏమి ప్రయోజనమ్?" అంటూ ప్రతిపక్షులను తిరస్కరిస్తున్నారు ఆళ్వార్లు.










ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR

28-5-2022

## తి.మొ.(4-10-3), తి.మొ.(4-10-4)

### ప్రశ్నలు & జవాబులు

**196.** నవతిరుపతులు అంటే ఏమిటి? (పేర్లు వ్రాయండి)

**జ.** ఆళ్వార్ తిరునగరి అను అష్టాక్షరీ మంత్ర రూప పద్మమునకు మధ్య కర్ణిక వలె ఆళ్వార్ తిరునగరి, చుట్టూ ఎనిమిది అక్షరములు ఎనిమిది పద్మ దళములు (రేకులు) వలె 8 దివ్యదేశములు అమరియున్నవి. వీటన్నింటినీ కలిపి నవతిరుపతులు అంటారు.

1. శ్రీ వైకుంఠము - వైకుంఠనాథన్ పెరుమాళ్
2. వరగుణమంగై - విజయాసనర్
3. తిరుప్పుళింగుడి - భూమిపాలన్,కాయశినవేన్దన్
4. తిరుతొలైవిల్లిమంగళమ్ - దేవపిరాన్, దేవేశ
5. తిరు తొలైవిల్లి మంగళమ్ - అరవిందలోచనర్, పంకజ లోచనర్
   (ఈ రెండింటినీ కలిపి రెట్ట తిరుపతులు అంటారు)
6. తిరుక్కుళంద్దై - మాయ క్కూత్తన్, చోర నాట్యన్
7. తిరుక్కోళూర్ - నిక్షేపవిత్తన్
8. తెన్ తిరుప్పేర్ - మకరనెడుకుళైకాత్తన్, మకరాయతకర్ణపాశర్
9. ఆళ్వార్ తిరునగరి - ఆదినాథన్ పెరుమాళ్.





4-10 ONRUNDEVUM

PASURAM 4

తి.మొ.(4-10-4)పాశురంలో "(మీచే పరదేవతగా) చెప్పబడుతున్న రుద్రునికి, బ్రహ్మకు, తక్కినవారికి ఆ శ్రియఃపతియే స్వామి; బ్రహ్మకపాలము యొక్క విలక్షణమైన మోక్షమును తెలుసుకోండి; తేజోమయమైన గొప్పదైన ప్రాకారముచేత చుట్టబడి అందముగా ఉన్న తిరునగరియందు వేంచేసి ఉన్న సర్వేశ్వరుని విషయమై, (సర్వేశ్వరుడు కాడు అనే) ఒక దోషమును చెప్పడం చేత లింగాన్ని దేవతగా కల మీకు ఏమి ప్రయోజనమ్?" అంటూ ప్రతిపక్షులను తిరస్కరిస్తున్నారు ఆళ్వార్లు.




















ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR

28-5-2022



# తి.మొ.(4-10-5), తి.మొ.(4-10-6)

## ప్రశ్నలు & జవాబులు

**197.** ఎంత విన్నా, విన్నంత వరకే గానీ, మరల చేసే తప్పులు చేసేస్తామ్!! ఎందుకని?

**జ.** మనం చేసుకున్న పాపాల కారణంగా

**198.** 5, 6 పాశురాలలో ఏమి చెప్పారు?

**జ.** 5వ పాశురంలో అన్య శేషత్వ నివృత్తిని చెప్తూ, అవైష్ణవులను నిరసిస్తున్నారు. 6వ పాశురంలో నమః శబ్దార్థమైన ఉపాయ త్వాన్ని తెలియజేశారు.

**199.** ఇప్పటివరకు చుక్కగుర్తు ఉన్న ముఖ్యమైన పాశురాలు (ఆద్యంత పాశురాలు కాకుండా) ఏవి?

**జ.** తి.మొ.(1-2-10), తి.మొ.(1-10-9), తి.మొ.(3-3-8), తి.మొ.(4-10-5).

**200.** ఆళ్వార్ తిరునగరిలో అచేతనాలు కూడా ఆ స్వామి కైంకర్య అపేక్షతో ఉంటాయి అని ఎలా తెలుస్తుంది? పాశురపదం - అర్ధము వ్రాయండి.

**జ.** ఆళ్వార్ తిరునగరిలో అచేతనాలు కూడా ఆ స్వామి కైంకర్య అపేక్షతో ఉంటాయి అని తెలిపే పాశురపదం "మలిన్దు శెన్నల్ కవరి వీశుమ్" - సమృద్ధమైన ఎఱ్ఱధాన్యపు కంకులతో చామరం వీచుతున్నట్లున్నాయి.



## తి.మొ.(4-10-7), తి.మొ.(4-10-8), తి.మొ.(4-10-9)

**ప్రశ్నలు & జవాబులు**

**201.** అన్యదేవతలను ఆశ్రయిస్తే ఫలితం వస్తుందా?

**జ.** అన్యదేవతలను ఆశ్రయిస్తే ఫలితం రాదు.

**202.** మార్కండేయుని విషయంలో ఏమి జరిగింది?

**జ.** మార్కండేయుడు రుద్రుడిని పరదేవతని ఆశ్రయిస్తే ఆ ఋషి పట్ల ప్రేమతో రుద్రుడు పరదేవత యైన శ్రీమన్నారాయణుడిని ఆశ్రయింప చేసాడు.



## తి.మొ.(4-10-7), తి.మొ.(4-10-8), తి.మొ.(4-10-9)

### ప్రశ్నలు & జవాబులు

**203.** శ్రీమన్నారాయణుని ఆశ్రయిస్తే, నిత్యమైన ఆత్మకు నిత్యమాన కైంకర్యం తప్పక లభిస్తుందని పిళ్ళై వి(ళ్ళు)ప్పుళైయర్, అప్పాన్ తిరువ(ళ్ళు)న్దూర్ అరైయర్ లకు ______ ఉపదేశించారు.

**జ.** శ్రీమన్నారాయణుడిని ఆశ్రయిస్తే నిత్యమైన ఆత్మకు నిత్యమాన కైంకర్యం తప్పక లభిస్తుందని పిళ్ళైవిళ్ళుప్పుళైయర్ , అప్పాన్ తిరువళ్ళున్దూర్ అరైయర్ లకు స్వామి పరాశరభట్టరు వారు ఉపదేశించారు.

**204.** తిరుమంత్రార్థం పరంగా 7, 8, 9 పాశురాలలో ఆళ్వార్లు ఏమనుగ్రహించారు?


**జ.** తిరుమంత్రార్థపరంగా ఆళ్వార్లు 7వ పాశరంలో నారాయణ పదార్థాన్ని, 8వ పాశరంలో నారాయణ నామాన్ని, 9వ పాశరంలో తదీయశేషత్వం గురించి అనుగ్రహించారు.



## తి.మొ.(4-10-7), తి.మొ.(4-10-8), తి.మొ.(4-10-9)

### ప్రశ్నలు & జవాబులు

205. _______ను మనసారా స్మరించినా ఉజ్జీవిస్తాము.
జ. ఆళ్వార్ తిరునగరిని మనసారా స్మరించినా ఉజ్జీవిస్తాము.




**తి.మొ.(4-10) ఒన్రుణ్డేవుమ్ పాశురముల అనుసంధానం -**
https://www.youtube.com/watch?v=JDMGzx4YXn4&list=PLaXO6I4dXRbmbMqoJqi2VtSIequVwOQdP&index=8

**తి.మొ.(4-10) ఒన్రుణ్డేవుమ్ పదికం ప్లేలిస్టు -**
https://www.youtube.com/playlist?list=PLaXO6I4dXRbmbMqoJqi2VtSIequVwOQdP

## తి.మొ.(4-10-10), తి.మొ.(4-10-11)

### ప్రశ్నలు & జవాబులు

**206.** మనం ఎవరికి కైంకర్యం చెయ్యాలి?

**జ.** పొట్టి బ్రహ్మచారి అయిన వామనమూర్తికి,కుంభనృత్రము చేసే శ్రీకృష్ణునికి చక్రధారి అయినస్వామికి కైంకర్యము చేయాలి.

**207.** ఈ పాశురాలు వింటే మనకేంటి?

**జ.** ఈ పాశురాలు వింటే మనకు భగవత్పరత్వ జ్ఞానం కలిగి అన్యదేవతారాధాన విడిచిపెట్టి శ్రీమన్నారాయణుడిని ఆశ్రయించి పరమపదము పొందుతారు.

**208.** స్వామి నమ్మాళ్వార్లకు ఏ మాల అంటే ఇష్టం? దానిని సూచించే పాశుర పదం వ్రాయండి.

**జ.** స్వామి నమ్మాళ్వార్లకు పొగడపూలమాల అంటే ఇష్టం. దానిని సూచించే పాశురపదము మకిళ్ మాల్తై.

**209.** 10వ పాశురంలో తిరుమంత్రార్ధ పరంగా ఏమనుగ్రహించారు?

**జ.** 10వ పాశురంలో తిరుమంత్రార్ధ పరంగా కైంకర్యము గురించి అనుగ్రహించినారు.



## తి.మొ.నాలుగవ పత్తు సారసంగ్రహం

### ప్రశ్నలు & జవాబులు

**210.** కోయిల్ తి.మొ.లో ఇప్పటివరకు మనం చూసిన తి.మొ.లు ఎన్ని? అవి ఏవి?

**జ.** తి.మొ.(1-1) ఉయర్వ్వర, తి.మొ.(1-2) వీడుమిన్, తి.మొ.(2-10) కిళరొళి, తి.మొ.(3-3) ఒజివిల్, తి.మొ.(4-10) ఒన్టుమ్ దేవుమ్.

**211.** ఈ నాలుగవ పత్తులో తిరుమంత్రార్థం అనుగ్రహించిన పాశురాలు ఏవి?

**జ.** తి.మొ.(4-3-7), తి.మొ.(4-10).

**212.** ఈ నాలుగవ పత్తులో అర్థపంచకజ్ఞానం అనుగ్రహించిన పాశురాలు ఏవి?

**జ.** తి.మొ.(4-7-1), తి.మొ.(4-7-7).

**213.** ఈ నాలుగవ పత్తులో అవతారాలను గురించి అనుగ్రహించిన  పాశురాలు ఏవి?

**జ.** తి.మొ.(4-2) పాలనాయ్, తి.మొ.(4-8) ఏఱాళుమ్.

**214.** మన్నార్గుడి రాజగోపాలన్ పరంగా అనుగ్రహించిన పాశురాలు ఏవి? ఎవరి నిర్వాహం ప్రకారం?

**జ.** తి.మొ.(4-6) తీర్ ప్ప్రారై. మణవాళ మామునుల నిర్వాహం ప్రకారం.

**215.** దుఃఖాలు, ఆర్థికబాధలు తొలగాలంటే ఏ పాశురాలు సేవించాలి?

**జ.** తి.మొ.(4-5) వీత్తిరున్దు.

**216.** ఈ నాలుగవ పత్తులో అత్యంత దుఃఖంతో అనుగ్రహించిన పాశురాలు ఏవి?

**జ.** తి.మొ.(4-7) శీలమిల్లా.

## తి.మొ.నాలుగవ పత్తు సారసంగ్రహం

**ప్రశ్నలు & జవాబులు**

**217.** మేల్కోటె పరంగా అనుగ్రహించిన పాశురాలు ఏవి? ఎవరి నిర్వాహం ప్రకారం?

**జ.** తి.మొ.(4-1) ఒరునాయకమాయ్. భగవద్రామానుజుల నిర్వాహం ప్రకారం.

**218.** ఆళ్వార్లకు మృతసంజీవని వలె పనిచేసిన పాశురమేది?

**జ.** తి.మొ.(4-6-10).

భాగవతుల సంతోషం కోసం మాకు తోచిన ఈ కైంకర్యాన్ని మీకు సమర్పిస్తున్నాము. ఏమైన తప్పులు ఉంటే మావిగా భావించి, ఒప్పులు ఉంటే పద్మజ అమ్మగారివిగా భావించి, మీ యొక్క సహకారాన్ని మాకు అందించి, మమ్మల్ని ఆశీర్వదించండి.

*- Bhavana Lakshmi Chunduru &*
*Vamsidhar Chunduru*